క్లుప్తంగా

తాగునీటి ఎద్దడి తలెత్తకూడదు



తాగునీటి సరఫరాపై సమీక్షిస్తున్న ఈఈ నాగేశ్వరరావు

సింగరాయకొండ: నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా జాగ్రత్త వహించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఒంగోలు డివిజన్ ఈఈ బీవీ నాగేశ్వరరావు అన్నారు. స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో సోమవారం తాగునీటి సరఫరాపై నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రక్షిత మంచి నీటి పథకం పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ వి.వేణుగోపాలరావు, ఆరుమండలాల ఏఈలు పాల్గొన్నారు.

ఎస్సైపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా నాయకులు సయ్యద్ హనీఫ్

సీఎస్‌పురం(పామూరు): ప్రజా సమస్యలపై చర్చించేందుకు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన ప్రజా సంఘాల కార్యకర్తలను అసభ్య పదజాలంతో దూషిస్తూ, దాడికి పాల్పడిన ఎస్సై యం.వెంకటేశ్వరనాయక్‌పై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా నాయకుడు సయ్యద్ హనీఫ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని రేగులచెలక గ్రామానికి చెందిన ఒక రైతు సమస్య గురించి మాట్లాడేందుకు ఆదివారం పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఊసా వెంకటేశ్వర్లుపై ఎస్సై వెంకటేశ్వరనాయక్, కానిస్టేబుల్ చంద్రానాయక్‌లు అసభ్య పదజాలంతో ధూషిస్తూ దాడికి పాల్పడినట్లు ఇది హేయమన్నారు. ఊసా వెంకటేశ్వర్లు, ఎస్.తిరుపతిరెడ్డి, ఎం.రత్నారెడ్డి, ఊసా రాజ్యలక్ష్మి, రత్నం పాల్గొన్నారు.

ఫ్లోరోసిస్ నియంత్రణకు కృషి



విప్పగుంటలో విద్యార్థిని పరీక్షిస్తున్న డాక్టర్ అనిల్‌కుమార్

పొన్నలూరు:

గ్రామాల్లో ఫ్లోరోసిస్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఫ్లోరోసిస్ నియంత్రణ అధికారి డాక్టర్ అనిల్‌కుమార్ అన్నారు. జాతీయ ఫ్లోరోసిస్ నివారణ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని విప్పగుంట, పెదవెంకన్నపాలెం, రావులకొల్లు, ఉప్పలదిన్నె గ్రామాల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంయన మాట్లాడుతూ ఫ్లోరోసిస్ ప్రభావంతో ధపడుతున్న వారికి రీహాబిటేషన్ ద్వారా ప్రభుత్వం పరికరాలు అందజేస్తుందన్నారు. ఈ నెల 15 నుంచి గ్రామాల్లో ఫ్లోరోసిస్ సర్వే నిర్వహించి దీనిపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. డాక్టర్లు మల్లికార్జున, రవికిరణ్, శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

పశు వైద్యం.. దైన్యం

- శిథిల భవనాలు, వైద్యుల కొరతతో పశువైద్యానికి గ్రహణం
- శిథిలావస్థలో సీఎస్‌పురం పశువైద్యశాల
- నిధులు మంజూరైనా నిర్మాణానికి నోచుకోని వైద్యశాల భవనం
- వసతులు లేమితో అవస్థలు పడుతున్న పశుపోషకులు
- ఇన్‌చార్జ్‌లతో డాక్టర్లకు భారంగా మారుతున్న వైద్యసేవలు
- పట్టించుకోని కూటమి ప్రభుత్వం



సీఎస్‌పురంలో అద్దెభవనంలో సాగుతున్న పశువైద్యశాల



డాక్టర్‌లేక మూతబడిన పామూరు మండలం రేగిచెట్లపల్లె పశువైద్యశాల



సీఎస్‌పురంలో శిథిలావస్థలో ఉన్న పశువైద్యశాల

పామూరు, సీఎస్‌పురం(పామూరు): శిథిలమైన పశువైద్యశాల భవనాలు, వైద్యుల కొరతతో పశువైద్యం నానాటికీ పశుపోషకులకు దూరమవుతోంది. సరైన భవనాలు, వసతులు లేక ఒకవైపు, వేధిస్తున్న డాక్టర్ల కొరత మరో వైపు పశుపోషకులకు శాపంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 15 నెలలు దాటినా నేటికీ సమస్యల పరిష్కారంపై దృష్టి సారించలేదు. సీఎస్‌పురం నడిబొడ్డున ఉన్న పశువైద్యశాల పూర్తిస్థాయిలో శిథిలావస్థకు చేరగా విధిలేని పరిస్థితుల్లో పాతవైద్యశాలకు దగ్గరలోనే అద్దె భవనం తీసుకొని విధులు నిర్వర్తిస్తున్నారు. 2017లో పామూరు, సీఎస్‌పురం మండలాలకు సంబంధించి సీఎస్‌పురం పశువైద్యశాలను నాటి ప్రభుత్వం ఏరియా పశువైద్యశాలగా అప్‌గ్రేడ్ చేసి వైద్యశాల నిర్మాణానికి రూ.75 లక్షలు నిధులు కూడా మంజూరుచేసింది. ఈ సందర్భంలో శిథిలావస్థలో ఉన్న భవన ప్రాంగణంలో ఉన్న 10 సెంట్ల స్థలంలో భవనం నిర్మాణానికి పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పునాది వేసేందుకు గుంతల కూడా తీసి పనులు ప్రారంభించబోగా రాజకీయ కారణాలతో కాంట్రాక్టర్ పనులు ఆపివేశాడు. నాటి నుంచి భవన నిర్మాణ పనులు ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న సామెతన మారగా భవన నిర్మాణం గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యారు.

వేధిస్తున్న డాక్టర్లు, సిబ్బంది కొరత

సీఎస్‌పురం ఏరియా పశు వైద్యశాల పరిధిలోని సీఎస్‌పురంతోపాటు మండలంలోని డీజీపేట, అంబవరంలో పశువైద్యశాలలు ఏర్పాటుచేశారు. సీఎస్‌పురంలో ఏడీ రమేష్ వైద్యసేవలు అందిస్తుండగా డీజీపేటలో డాక్టర్ మునీర్ ఒక్కరే ఉండగా వెటర్నరీ అసిస్టెంట్, అటెండర్ లేరు. మరో వైద్యశాల అంబరంలో డాక్టర్, వెటర్నరీ అసిస్టెంట్ లేకపోగా ఒక్క అటెండర్ మాత్రమే ఉండగా డీజీపేట డాక్టర్ ఇన్‌చార్జ్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇక ఇదే ఏరియా వైద్యశాల పరిధిలోని మండల కేంద్రమైన పామూరులో పశువైద్యాధికారి రెగ్యులర్ కాగా మండలంలోని రేగిచెట్లపల్లెతోపాటు నియోజకవర్గంలోని వెలిగండ్ల, మొగుళ్లూరు వైద్యశాలల్లో ఇన్‌చార్జి డాక్టర్‌గా మొత్తం 4 చోట్ల విధులు నిర్వహిస్తున్నాడు. దీంతో పనిభారమై తీవ్ర అగచాట్లు పడుతున్నారు. రేగిచెట్లపల్లెలో ఇన్‌చార్జ్ డాక్టర్ వచ్చిన రోజు మాత్రమే వైద్యశాల తెరిచి ఉంచుతుండగా మిగిలిన రోజుల్లో రోజుల్లో వెటర్నరీ అసిస్టెంట్, అటెండర్ కూడా లేకపోవడంతో వైద్యశాల మూసివేస్తున్నారు.

దీంతో రేగిచెట్లపల్లె ప్రాంత ప్రజలకు పశువైద్యం గగనంగా మారుతోంది. పాలకులు, అధికారులు తక్షణం స్పందించి డాక్టర్లు, సిబ్బంది కొరత తీర్చి మెరుగైన పశువైద్యసేవలు అందించాలని పశుపోషకులు కోరుతున్నారు. పామూరు మండలంలో గేదెలు 25 వేలు, సీఎస్‌పురం మండలంలో 20 వేల వరకు ఉన్నాయి. అదే విధంగా పామూరు మండలంలో 75 వేల గొర్రెలు, 29 వేల మేకలు ఉండగా, సీఎస్‌పురంలో 58 వేల గొర్రెలు, 19 వేల మేకలు ఉన్నాయి.

వైద్యశాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం



సీఎస్‌పురంలో పశువైద్యశాల నూతన భవన నిర్మాణానికి నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపాం. త్వరలో నిధులు మంజూరయ్యే అవకాశం ఉంది. నిధులు వచ్చిన వెంటనే నూతన భవనం నిర్మాణానికి చర్యలు చేపట్టి పశుపోషకులకు మెరుగైన సేవలు అందేలా చూస్తాం.

– డాక్టర్ ఆర్.రమేష్, ఏడీ, సీఎస్‌పురం

రెగ్యులర్ డాక్టర్‌ను నియమించాలి



మండలంలోని రేగిచెట్లపల్లె పశువైద్యశాలకు రెగ్యులర్ డాక్టర్‌ను నియమించి ప్రతి రోజు పశు వైద్యసేవలు అందుబాటులోకి తేవాలి. మారుమూల ప్రాంతం కావడంతో పశుపోషకులు పశువుల వైద్యం కోసం దూరప్రాంతాలకు పోవాల్సి వస్తోండగా ఆర్థికభారంగా మారుతోంది.

– ఎం విజయశేఖర్, సర్పంచ్, ఎల్‌ఎస్‌పురం

వల్లూరమ్మకు ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో వల్లూరమ్మ

టంగుటూరు: చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు వల్లూరమ్మ ఆలయాన్ని మూసివేశారు. అనంతరం సోమవారం ఉదయం సంప్రోక్షణ ర్వహించారని ఈఓ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించి, భక్తులకు ప్రత్యేక అలంకరణలో దర్శనం ఇచ్చారు.

10న ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల ఎన్నికలు

కనిగిరిరూరల్: ఏపీ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ కనిగిరి ప్రాంతీయ మండలాల ఎన్నికలు ఈనెల 10న నిర్వహించనున్నట్లు సంఘ అధ్యక్షుడు తమ్మినేని పెద్దిరెడ్డి అన్నారు. స్థానిక పెన్షనర్స్ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహిచంచారు. ఈ సందర్భంగా టి.పెద్దిరెడ్డి మాట్లాడుతూ బుధవారం 10వ తేదీ ఉదయం పది గంటలకు డాక్టర్ గురుబ్రహ్మం ధ్యాన మందిరంలో ఎన్నికలు, సమావేశం నిర్వహిస్తామన్నారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు విశ్వరూపాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బీవీ సుబ్బారావు, రాష్ట్ర సహాధ్యక్షులు జి. రవీంద్రనాథ్‌లు హాజరవుతారని చెప్పారు. తొలుత వివిధ పెన్షనర్ల సమస్యలపై చర్చించారు. సంఘ నాయకులు ఆర్‌ఎంవీఎల్ నరసింహారావు, ముక్కు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత పోరును విజయవంతం చేయండి



పామూరులో అన్నదాత పోరు వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు



పీసీపల్లిలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నేతలు

పామూరు: వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో కనిగిరిలో మంగళవారం జరిగే అన్నదాత పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, ఎంపీపీ, మహిళా విభాగం జోనల్ ప్రెసిడెంట్, నెల్లూరు జిల్లా ఇన్‌చార్జ్ జోనల్ ప్రెసిడెంట్ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం అన్నదాత పోరు వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కో ఆప్షన్ నాయబ్‌రసూల్, కల్లూరి రామిరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు చాంద్‌బాషా, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, జె.గోవిందయ్య, శ్రీరాం శ్రీను, షేక్.గయాజ్, యం.గురయ్య, ఎలికా అచ్చయ్య, గాయకవాడ సుభాషిణి, పందిటి వెంకట లక్ష్మి, తాళ్ల నాగేశ్వరరెడ్డి, ఎం అనంతరెడ్డి, సూరిపోగు మాల్యాద్రి, కె.శివరామిరెడ్డి, కె.వెంకటస్వామిరెడ్డి, పి.గురవయ్య, తుపాకుల ఆంజనేయులు, షేక్.రసూల్, పోతల రమేష్, జాజం శ్రీరాములు, ఆవుల రామకృష్ణ, పి.బాలసిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లి: రైతులకు అండగా వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఈ నెల 9న చేపట్టనున్న అన్నదాత పోరులో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో కార్యక్రమ వాల్‌పోస్టర్లను నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. యారవ నరసింహం, పరిమి వెంకటరావు, మూల రాజశేఖర్ రెడ్డి, ఎర్రం రెడ్డి మోహన్ రెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, బండారు కృష్ణ, గాలి నాగేశ్వరావు, కృష్ణ, పర్చూరు రమేష్, సేలం సుదర్శనం, రవి వెంగల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: అన్నదాత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో కార్యక్రమ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతులు నేతలను నిలదీయాలన్నారు. సర్పంచ్ సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, రైతు సంఘ కార్యదర్శి శ్యామల సాంబిరెడ్డి, ఎంపీటీసీలు సూరిశెట్టి నారాయణస్వామి, రుద్రపాటి రాజు, సర్పంచ్ కత్తిరాజారావు, గ్రామ కమిటీల అధ్యక్షుడు కస్తాల బాలజీ, పల్లపోలు శ్రీనివాసులరెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మద్ది తిరుపతయ్య, కె.వెంకటకాశయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ మౌలాలి, వైస్ సర్పంచ్ ఇట్టెం క్రిష్ణ, ఎం,.వెలుగొండయ్య, మత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్ల,(కనిగిరిరూరల్): రైతులకు అండగా వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఈ నెల 9న జరగనున్న అన్నదాత పోర్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం అన్నదాత పోరు వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎలికా నారాయణ, పొల్లా సుబ్రహ్మణ్యం, నాగూర్ యాదవ్, గంజిరవీంద్రారెడ్డి, తాతపుడి నాని, దాదా సోమయ్య, వెంకట రంగయ్య, పేరం వెంకట సుబ్బారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, పగడాల చక్రి, సోము బాల సొదయ్య, అనపర్తి కిరణ్‌రెడ్డి, గజ్జల నాగిరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హెచ్‌ఎంపాడులో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న గజ్జల వెంకటరెడ్డి, నేతలు

ప్రకృతి వ్యవసాయంతో రైతులకు మేలు



ఆహార ఉత్పత్తులు విక్రయిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

కొండపి:

ప్రకృతి వ్యవసాయంతో సాగుచేసిన పంటలకు మంచి డిమాండ్ ఉండి అధిక లాభాలు పొందవచ్చని యూనిట్ ఇన్‌చార్జిలు రంజిత్, మందాకిని, మాధవ అన్నారు. మండల కేంద్రంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఇలవర, కట్టవారిపాలెం, పెరిదేపి యూనిట్లలో ఏటీఎం మోడల్ ద్వారా పండించిన పంటలను విక్రయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన పంటలకు ప్రస్తుతం మార్కెట్లో ఎక్కువ డిమాండ్ ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన కలిగి పంటల సాగు చేసేందుకు ముందుకు రావాలన్నారు. సహజ సిద్ధంగా పండించిన ఆహార ఉత్పత్తులను తినడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని సూచించారు. ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది, రైతులు, కొనుగోలుదారులు ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలను కొనుగోలు చేశారు. కార్యక్రమంలో ఐసీఆర్పీలు జోత్స్న, గౌతమి, విజయలక్ష్మి, ఏడుకొండలు, తిరుమల, మాలకొండయ్య, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

పొన్నలూరు: ప్రకృతి వ్యవసాయంతో సాగు చేసిన పంటలకు మంచి డిమాండ్ ఉండి అధిక లాభాలు పొందవచ్చని ఏఓ రాము అన్నారు. పొన్నలూరులో సోమవారం ప్రకృతి వసాయం, పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన పంటలకు ప్రస్తుతం మార్కెట్‌లో ఎక్కువ డిమాండ్ ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన కలిగి పంటలు సాగు చేయడానికి ముందుకు రావాలన్నారు. ఎల్‌టీ మందాకిని, జ్యోత్స్న, పి ఏడుకొండలు, నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

దిగజారుతున్న పొగాకు సరాసరి ధర



వేలం నిర్వహిస్తున్న అధికారులు

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో సరాసరి ధరలు దిగజారుతున్నాయి. రెండు రోజులుగా సరాసరి ధర రూ.200లకు పడిపోయింది. సోమవారం నిర్వహించిన వేలంలో క్లస్టర్ పరిధిలోని అక్కచెరువుపాలెం, గోగినేనివారిపాలెం, పైడిపాడు గ్రామాలకు చెందిన రైతులు 1205 బేళ్లను వేలానికి తీసుకురాగా 903 బేళ్లను కొనుగోలు చేసి 302 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.315, కనిష్ఠ ధర రూ.120, సరాసరి ధర రూ.191.63 పలికిందని నిర్వహణాధికారి సునీల్‌కుమార్ తెలిపారు. వేలంలో 19 కంపెనీలు పాల్గొన్నాయి.

అధిక ఉత్పత్తి అమ్మకాలకు అనుమతి

టంగుటూరు: అధిక ఉత్పత్తి పొగాకు అమ్మకాలకు అనుమతి వచ్చినట్లు వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక వేలం కేంద్రాన్ని పొగాకు బోర్డు ప్రొడక్షన్ మేనేజర్ వేణుగోపాల్, రీజనల్ మేనేజర్ శ్రీలం రామారావు పరిశీలించారు. వేలం కేంద్రానికి కమ్మవారిపాలెం, కట్టుబడిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 831 బేళ్లను తీసుకురాగా 706 కొనుగోలు చేసి 125 బేళ్లను తిరస్కరించారు. గరిష్ఠ ధర రూ.317, కనిష్ఠ ధర రూ.125, సరాసరి ధర రూ.235.52గా నమోదైంది. వేలంలో 42 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

వైఎం ప్రసాద్‌రెడ్డికి ఘన సన్మానం



వైఎం ప్రసాద్‌రెడ్డిని సన్మానిస్తున్న దద్దాల, నేతలు

కనిగిరిరూరల్: వైఎస్సార్ సీపీ రాష్ట్ర రైతు విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన పీడీసీసీబీ మాజీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి(బన్నీ)ని స్థానిక పార్టీ కార్యాలయంలో కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్, నేతలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఒకేరెడ్డి, యక్కంటి శ్రీను, పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, డాక్టర్ రసూల్, డాక్టర్ ఆవుల కృష్టారెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, మండాది కృష్ణారెడ్డి, కటికల వెంకట రత్నం, జి.ఆదినారాయణరెడ్డి, సిరుప వెంకట గోవర్ధన్‌రెడ్డి, పాలక సిద్దారెడ్డి, నాగమణి, ఎర్రంరెడ్డి మోహన్‌రెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, సీహెచ్ కిషోర్, రామనబోయిన శ్రీను, పలుకూరి భాస్కర్, వాకుమళ్ల రాజశేఖరరెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారుల దాడులు

పీసీపల్లి: మండలంలో విద్యుత్ విజిలెన్స్ అధికారులు దాడులు చేశారు. మొత్తం 25 బృందాలుగా ఏర్పడి తనిఖీ చేసి రూ.2.67 లక్షల జరిమానా విధించినట్లు ఏఈ రమాకాంత్ తెలిపారు. అక్రమ విద్యుత్ వాడుతున్న 9 మందికి రూ.25 వేలు, విద్యుత్ చౌర్యానికి పాల్పడిన 8 మందికి 42 వేల జరిఆనా విధించారు. విద్యుత్ అక్రమంగా వినియోగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డీపీఈ టి.హైమావతి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.వెంకటేశ్వర్లు, డి.కృష్ణారెడ్డి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కోటేశ్వరరావు, కోటయ్య పాల్గొన్నారు.



దాడిలో పాల్గొన్న అధికారులు

యూరియా కొరత లేకుండా చూడాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న సీపీఐ నాయకులు

పామూరు: రైతులకు యూరియా కొరతలేకుండా ప్రభుత్వం చూడాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సయ్యద్ మౌలాలి పేర్కొన్నారు. సీపీఐ పిలుపుమేరకు యూరియా కొరతపై సోమవారం తహసీల్దార్ వాసుదేవరావుకు వినతిపత్రం అందజేశారు. వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయించేందుకు చూస్తున్నారని, దీన్ని నివారించి రైతులకు యూరియా అందేలా చూడాలని వినతిపత్రం అందజేశారు. పార్టీ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్, వజ్రాల సుబ్బారావు, పేరం రఘునాథరెడ్డి, రాగిపాటి సూరిబాబు, మహేష్ పలువురు పాల్గొన్నారు.

కనిగిరిరూరల్: కూటమి సర్కార్ పాలనలో యరియా, ఎరువుల కృత్రిమ కొరత ఏర్పడి రైతులు గందరగోళ పరిస్థితులు ఎదుర్కొంటున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై రవీంద్ర బాబు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం పార్టీ మండల సహాయ కార్యదర్శి ఎస్‌కే గులాం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వై రవీంద్ర బాబు మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు, యూరియా అందించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందన్నారు. అనంతరం వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందచేశారు. జీపీ రామారావు, పందిటి మోహన్, జి.బాలిరెడ్డి, ఎస్‌కే ఖాశింపీరా, పి. సుబ్బారావు, సీహెచ్ పవన్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): యూరియా కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు తీసుకుని రైతులు సాగుచేసిన పంటలకు సరిపడా యూరియా కొరతలేకుండా చూడాలని సీపీఐ మండల కార్యదర్శి ఎస్‌కేవై.పెదమస్తాన్ అన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు యూరియా కొరతపై సోమవారం తహసీల్దార్ హుస్సేన్‌కు వినతిపత్రం అందజేశారు. గౌడోన్లలో పాస్పేట్ కొంటేనే యూరియా ఇస్తామని మెలికపెడుతున్నారని వారిపై చర్యలు తీసుకుని, అవసరమైన రైతులకు నిర్దేశిత రేట్లకే యూరియా ఇచ్చేలా చర్యలు చేపట్టాలని వారు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జి.నరసింహులు, యస్.రమేష్, మౌలాలి, నారాయణ పలువురు ఉన్నారు.


టంగుటూరు: రైతులకు పూర్తిస్థాయిలో ఎరువులు అందించాలని సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నేతలు టంగుటూరి ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు పేరయ్య తదితరులు తహసీల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఏవీఎస్ చౌదరి, గుంతోటి ప్రసాద్, టి.సుశీల, ఎంకే బేగ్, ఏం రావు, కొండ్రు భాస్కర్, చలమయ్య, మానిక, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.



పామూరు: వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు



టంగుటూరులో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నేతలు



సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

కందుకూరు డివిజన్

90102 24456

Office mail : sakshiongads@gmail.com